
చి. శ్రీరామమూర్తి
CHANDRA

ఎల్లయ్య దిన పత్రికను తిరగేస్తున్నాడు. అతని కళ్ళు ఒక చిన్న కాలమ్‌లో ఉన్న ప్రకటన మీద పడ్డాయి. ఆ ప్రకటనను ఒకానొక మంత్రి ఒకానొక సందర్భంలో పత్రికా ప్రతినిధుల ఎదుట వెల్లడించినది. ఎల్లయ్య ఆ ప్రకటన సారాంశాన్ని పూర్తిగా అర్థం చేసుకున్నాడు. ఇప్పుడాయనకు కావలసిందల్లా దాంతో లాభం పొందడమే.

ఎల్లయ్య ఏమీ తక్కువ తిన్న మనిషి కాడు. ఆయన ఏ పదవిని చేపట్టక పోయినా చుట్టుపక్కల వారికి సలహాదారుడి గానో, నాయకుడి గానో వ్యవహరించి కాస్తో కూస్తో పేరు సంపాదించుకున్నాడు. ఎల్లయ్య అనగానే ఫలానా వాడనే ఒక గుర్తింపును తెచ్చుకున్నాడు. ఆ గుర్తింపుతోనే చిన్న చిన్న పనుల్ని అలా అలా నెరవేర్చుకునే తాహతును సంపాదించుకున్నాడు.

ముక్కుపుటాల కింద ముళ్ళ పొదల్లా గుబురు మీసాల్ని పెంచుకుని ఆ మీసాల పొదల మాటున చిరునవ్వుల విద్యుల్లాసంలో, ఎన్నో గుట్టుల్ని, రట్టుల్ని దాచేసుకున్నాడు. దాచేసుకుంటాడు. ఆయన చికిలి కళ్ళు ఎప్పుడూ సూక్ష్మ దర్శినుల్లా పని చేస్తుంటాయి. ముందు చూపుకు ముక్కు సూటిగా పోవడం అనర్థదాయకమని భావించుకునే వాడు. అందువల్ల డొంక తిరుగుడుగా చూడ్డం. నడవడం అలవాటు చేసుకున్నాడు. ఆ డొంక తిరుగుళ్ళలో తప్పుల్ని ఒప్పులుగా ఒప్పుల్ని తప్పులుగా మలచుకో వచ్చుననే ధైర్యం అతనిది.

ఖద్దరుగుడ్డ లీ దేశా న్నెలా పాలిస్తున్నాయో, లాలిస్తున్నాయో ఎల్లయ్యకు బాగా తెలుసు. ఆ ముసుగుల్లో దూరామంటే మళ్ళీ బయటి ప్రపంచపు గొడవల్ని బలాదూర్ చేయొచ్చున్న నగ్న సత్యాన్ని, చేతికి చిక్కినంతగా దండుకో వచ్చునన్న యథార్థాన్ని కూడ ఆకళింపు చేసుకున్నాడు. అవసరమయితే 'అహం తవ పాదధూళిం, అహం తవ పాదరక్షం' అనేయగల్డు. ఒక్కో చోట పొగడ్తలే పని చేస్తాయనుకుంటే, "దివినే వదిలి భువి కేతెంచిన దివ్య మంగళ మూర్తివో" అనిస్తోత్ర పాటాల్ని వల్లించనూ గల్డు. ఒక్క మాటలో చెప్పుకుంటే ఎల్లయ్య ఘటనా ఘటనసమర్థు డనుకోవచ్చు.

"ఏమండీ! ఇలా బజారు కెళ్ళి కూరగాయ లేమైనా పట్టుకొస్తారా? లేదా? ఇవ్వాళకూడ చింతకాయ పచ్చడి తోటే గడుపుదామంటారా?" లోపలినుండి భార్య అలివేలు చిన్న కేక లాటిది వేసింది.

భార్య గొంతుక హెచ్చు స్థాయిలో చించుకోవడం గమనించి, పేపరును చంకలో ఇరికించుకుని ఇంట్లోకి వెళ్ళాడు ఎల్లయ్య.

మొగుడి నుండి ఏ సమాధానమూ రాకపోయినందువల్ల అలివేలు మొహం మీద ప్రశ్నార్థకం అలానే ఉండిపోయింది.

"అలివేలూ! కాస్త స్థాయి తగ్గించవే. ఏదైనా వస్తువు లేకుంటే నెమ్మదిగా చెప్పొచ్చు కాని, లౌడు స్పీకరులా అరిస్తే, నా పరువేం గాను? ఫలానా ఎల్లయ్య గారింట్లో ఫలానా వస్తువు లేదని ఇద్దరు డాబు తప్పితే మరేం లేదనుకోరూ. ఈ నాలుగ్గోడ లెందుకున్నాయి. పది మందికి మన గురించిన విషయాలేం తెలవ కూడదనేగా?" అన్నాడు ఏ సమాధానమూ చెప్పకుండా.

"ప్చ్. చెవిలో పూదా అన్నమాట. ఆ పూదిందేదో మీ చెవుల్లోకి దూరుతుందా అన్నది నా అనుమానం" అలివేలు మూతిని మూడొంకర్లు తిప్పింది.

"అలివేలూ! చేతికి బొటన వేలు లాటి వాడిని నన్ను చిటికెన వేలులా తీసి వేయకు. అన్నీ విన్నాను. ము వింకేమీ మాటాడకంతే. ఒక సంచితెచ్చి ఇలా పడేయ్. బజారు కెళ్ళొస్తాను. పది పాలకూర కట్టలకు సరిపడ డబ్బులు మాత్రమే ఉన్నాయి ఇవాళ్టికి" అన్నాడు ఎల్లయ్య భార్యతో.

"పాలకూర, గోంగూర, తోటకూర తప్ప మీ రేం తేగలరు" ఈసడించు కున్నట్టు చూసింది అలివేలు మొగుణ్ని.

'ఉన్న దానితోటే పూరెల వలయురా. అని చెప్పాడు నాకు చిన్నతనంలో మా వీధి బడిపంతులు.'

'సామెత లేం మేత పెట్టవండి'.

"పెడతాయో లేదో నీ కేం తెలుసు. వెళ్ళి సంచి పట్టా. ఇక నీతో వాదులాడుతూ కూచో లేను."

అలివేలు సంచి సందించి "దోవలో ఎవరైనా కనబడితే మాటల్లో పడి కూరగాయల సంగతి మరిచి పోయేరు. త్వరగా వచ్చేయండి" అంది.

భార్య మాటల్ని పట్టించుకోకుండా బజారు వైపు కదిలాడు ఎల్లయ్య.

కూరగాయల మార్కెట్టు దగ్గర లోనే ఉంది. నేరుగా వెళితే ఆరేడు నిమిషాల్లో అక్కడికి చేరుకో వచ్చు. కాని ఎల్లయ్య కున్న డొంక తిరుగుళ్ళ అలవాటు మూలాన మరో దారి పట్టాడు. కారణం ఆ డొంక తిరుగుడు దారిలో సమితి ప్రెసిడెంటు గారి ఇల్లు దర్శన మిస్తుంది. ఈయన అదృష్టం బాగుంటే, ఆయన ఇంట్లోనే ఉంటే ప్రెసిడెంటు గారితో ఒకటి రెండు మాటలు మాట్లాడి తన కవసరమైన విషయాల్లో సహాయాన్ని అర్థించే అవకాశం కలుగుతుంది. అంతకన్నా మరేం లేదు.

ఎల్లయ్య ప్రెసిడెంటుగారి ఇంటి ముందుకు చేరుకోగానే ఆయనగా రెక్కడికో బయలుదేరే ఉద్దేశ్యంతో ఇద్దరు ముగ్గురు వందిమాగధుల వెంట వారితో రోడ్డు మీదే మంచున్నారు.

ఎల్లయ్యకు నోట తెరుచుకునే పరిస్థితి కాని, కావలా కున్న మీద పడి కురుస్తుందేమో నన్న భయం కాని లేదు. అలాటి సందర్భం కలిసొచ్చి నందుకు తను కొలిచే దేవుణ్ని ఒక్కసారి మనసులోనే తలచుకుని సంబర పడ్డాడు.

భుజం మీది పొందూరు ఖాదీ ఉండువాను సరిజేసు కుంటూ, హోదాను తెలుపుతూ గర్వంగా గాలికి రెపరెప లాడుతున్న జరీ అంచు ధోవతిని అదిమి పట్టుకుంటూన్న ప్రెసిడెంటు ఎల్లయ్యను చూసి అరువు తెచ్చుకున్న చిరునవ్వును సమ్మోహనాస్త్రంలా వదులుతూ, "ఏమోయ్ ఎల్లయ్యా! బాగున్నావా?" అని పలకరించాడు.

రాబోయే ఎలక్షన్లలోకూడ కాబోయే ప్రెసిడెంటు కాబట్టి, ఎల్లయ్య వెనకాల ఉన్న వోట్ల నన్నింటిని రాబట్టుకోవడానికి ఇలాంటి పలకరింపులే అవసరమని ఆయనకు తెలుసు.

"ఏదో తెండి తమరి దయ" వినయంగా చేతుల్ని జోడిస్తూ అన్నాడు ఎల్లయ్య జవాబుగా.

# ఊపిరి ఊసులు

ఇవి
నా ఊపిరి ఊసులు
గుండెలోంచి నేరుగా
దూసుకొని వెలువడిన
చైతన్య రోచులు.

ఈ ఊసులు
అర్థం కాని భాషలు కావు
నిన్నటి ఆలోచన అచ్చుల్లోంచి
తీసిన మూసలు కావు.

ఆలజడుల ఆకాశంలోంచి
సూటిగా దిగిన రేఖలు
సమాజపు అశాంతిలో
సామాన్యుని అంతులేని ఆవేదనలో
ఓనమాలు దిద్దుకొన్న
పసిన ఓంకారాల వరుసలు
నా ఊసులు

కాసుల ఝంకారాలకు
ఉలికి పడవు
నా ఊసులు
పేదవాళ్ళ లోతు కళ్ళల్లోంచి రాలిన
కన్నీటి రాసులు.

నా ఊపిరి ఉలిపిరి
రెపరెపల ధ్వనుల్లో
స్పష్టాస్పష్టపు ఆలాపనల్లో
లోకానికి వినిపించిన
ఆవేదనా ఘోషలు

నా ఊసులు
గుండె చెవులకే వినిపిస్తాయి
గుండె చెరువైన అట్టడుగు
జీవితాలనే కీర్తిస్తాయి.

వల్లింపులు కావు
తిట్లు కావు
ఆక్రోశంలోంచి పుటిన
అనవసరావేశాలు కావు

బాధల గాథలు బరు వెరిగిన
నిస్సహాయత యొక్క
అనవసరావేశాలు కావు
బాధల గాథలు తెలిసిన
అశ్రుబిదువు బరు వెరిగిన
నిస్సహాయత యొక్క

భావన వగతం చేసుకొన్న
అభయహస్తాలు—నా ఊసులు
ఇది నా ఊపిరి ఊసులు

-ఎ. బసలింగప్ప

తాజా వార్తలకు
ఆంధ్రప్రభ దిన-పత్రిక
చదవండి



కేశ సంపదకు
రీటా


స్త్రీలూ పురుషులూ వాడవచ్చును
సూపర్ ఎకానమి (100 ml) సైజులో కూడా వస్తున్నది

"దయ మాటేమిటోయ్. అది భగవంతుడి సొత్తు". తనూ ఒక చిల్లర దేవుని నన్న భావాన్ని బయటకు పొక్కనీయు లేదు ప్రెసిడెంటు.

"మరేనండి. తమరి పేరుకాడ సాహిత్యభృగవాన్ని కదాని". వినయంలో విశ్వాసాన్ని ఎక్కువ పాళ్ళలో కలిపాడు.

"సరేలే. అంతగా పొగిడేసి పొడుగు వాణ్ణి చేయుమాక. నాతో ఏమైనా అవసర మొస్తే చెప్పేసేయ్. తప్పకుండా ప్రయత్నిస్తాను."

"పొట్టి వారైనంత మాత్రాన ఏమైంది విూ హృదయం ఉంది మహాశయా—శాంత మహాసముద్ర మనుకోండి."

"బలేవాడివోయ్. మాటలు నేర్చావు. ఇంకా ఏమైనా ఉన్నాయా?"

"యదార్థమే పదార్థ మన్నారండి పెద్దలు. ఆ శాంత మహాసముద్రపు లోతు నెవరు తెలుసుకో గలరు. విూ హృదయ వైశాల్యా న్నెవరు లెఖ్ఖ కట్టగలరు". పొగడ్తలో ఉపమానాలు పోటీపడ్డాయి.

ప్రెసిడెంటుగారి పక్కనున్న వందిమాగధులు సినిమాల్లో ఎక్స్ట్రాలు తల ఊపినట్లు, ఊపి "ఆహా నిజం సెల విచ్చారు. ఓహో ఎంత చక్కగా వర్ణించారు" అని అనేశారు.

"అదేనండి, నేను యదార్థాన్ని పదార్థంలా చూస్తే నని చెప్పలేదా. ప్రెసిడెంటుగారి హార్టు ఈజ్ ఈక్వల్ టు పసిఫిక్ ఓషన్" మనోహరి పిల్లకాయలచే పాటం కళ్లే వేయిస్తున్న బడి పంతులులా అనేశాడు.

ప్రెసిడెంటుగారు మళ్ళీ భుజం విూది కండువాను పైకెగదోసుకుని, వేళ్ళకున్న ఉంగరాల్ని సవరించు కుంటూ లీవిని ఒలక బోశారు. అంటే పరోక్షంగా ఆ పొగడ్తల నన్నింటినీ, ఆ స్తోత్ర పాటాలన్నీ తనకూ, తన హోదాకు తగినవే అని అనుకున్నా రన్నమాటే. కాని నాయకుల కో లక్షణం ఉంటుంది. ఎవరేమైనా అనుకోనీ—వెంటనే బయట పడిపో కూడదు. అలా ఎవడైనా వెలితి పడ్డాడా—వాడు నాయకుడే కాలేడు. జీవితంలో పైకి రాలేడు. ఆ సంగతి సాహిత్యభృగవాన్లుకి బాగా తెలుసు.

"ఎల్లయ్యా! ఇందాకే చెప్పాలనుకున్నా. అడగాలి సిందేదో అడిగేయమని. మళ్ళీ పొగడ్తేనా?" విసు క్కుంటున్నట్టు నటించాడు ప్రెసిడెంటు.

ఎల్లయ్యకింకా పొగడాలిసిన అవసరం లేకపోయిం ది. అసలు పొగడ్డాని కతని దగ్గర పదాలు కరువై పోయాయి. "మరేనండీ, మన నియోజక వర్గపు ఎం. ఎల్. ఏ. విూకు బాగా తెలుసుని మా వాడు చెప్పగా విన్నాను" అన్నాడు.

'ఓహ్హోహ్హో' అని వికటాట్టహాసం లాటి ఒక అట్టహాసాన్ని ప్రదర్శించి గర్వంగా విూసాల్ని మెలేసి, "తెలుసా అంటావేమిటోయ్? వాడెవడనుకున్నావ్—నాకు బావమరి దవుతాడు.' చెప్పాడు ప్రెసిడెంటు భగవాన్లు ఎమ్మెల్యేతో తన కున్న బంధుత్వాన్ని తెలియజేస్తూ.

"అలాగాండి. అయితే విూ రిరువురూ బంధుకోటి లోని వారే నన్నమాట."

"అవును."

"విూ లాయనకు నా గురించి ఒక చిన్న ఉత్తరం

ముక్క రాసి పెట్టండి. ఎల్లుండి సిటీ కెళుతున్నాను." చేతులు నలుపు కుంటూ మళ్ళీ వినయం ప్రదర్శించాడు ఎల్లయ్య.

ప్రెసిడెంటు మురిసిపోయినట్లుంది నాకు లేని పనులు వీడి కేముంటా యబ్బా అని వితర్కించుకుని, అదే భావం ఉట్టిపడేలా, "ఎమ్మెల్యేలతో ఏం పని తగిలిందోయ్" అన్నాడు.

"చిన్న పనుంది లెండి".

"ఒక ఉత్తరం ముక్క కోసం ఎంత పొగిడేశావోయ్ ఎల్లయ్యా. అలాగే రాసిస్తాను. సాయంత్రం ఒకసారి కనబడు."

"అమ్మమ్మా! సాయంత్రం దాకా ఎందుకండీ. మీా కెన్నో పనులుంటాయి. ఎటో వెళ్ళి పోయారంటే పునర్దర్శనా లెప్పుడో. కాగితం, కలం నా దగ్గరుంది లెండి" అంటూ జేబు లోంచి ఒక తెల్ల కాగితాన్ని తీసి పెన్నుకూడ అందించాడు—ఇప్పుడే, ఇక్కడే రాసివ్వమంటూ.

ప్రెసిడెంటు ఉభయసంకటంలో పడ్డాడు. ఈ ఎల్లయ్య జిగురు లాంటి వాడు. పట్టుకుంటే ఒక పట్టాన వదిలి పెట్టడు. ఇప్పుడు కాదు కూడదన్నా ఇంతదాక పొగిడిన పొగడ్తలు అన్నింటిని తెగడ్తలుగా మార్చి అనువుగాని చోట అనేయ గల్డు అనుకుని, కాగితం కలం అందుకుని, వంది మాగధుల్లో ఒకడు చదువుతున్న 'రాజకీయ పంచ వింశతి' కావ్యాన్ని పాడ్‌గా పెట్టుకుని, ముచ్చటగా మూడు ముక్కల్లో ఎల్లయ్యను పరిచయం చేస్తూ ఎమ్మెల్యే కో ఉత్తరం రాసిచ్చాడు.

ఉత్తరాన్ని కళ్ళకద్దుకుని, జేబులో పదిలంగా దాచుకుంటూ, ఇక వెళ్ళొస్తానండీ. మిమ్మల్ని కష్టపెట్టాను. ఏమనుకోకండి'అంటూ వో పిడ్కోలు నమస్కారం పెట్టి ప్రెసిడెంటు దగ్గర సెలవు పుచ్చుకొని బయల్దేరాడు ఎల్లయ్య.

సగం దూరం వెనక్కొచ్చేసిన తరువాత పాలకూర కట్టల సంగతి జ్ఞాపకం వచ్చి, కూరగాయల అంగడికి బయల్దేరాడు.

ఎల్లయ్య ఇంటికి చేరుకునే సరికి భార్య అలివేలు ఆడపులిలా మీాద పడేందుకు సిద్ధంగా ఉన్నది. పాలకూరకట్టలు అవిడ చేతికందిస్తే ముఖాన్నే విసిరి కొట్టినంత పని చేసి, ఎప్పుడో చేసిన చింతకాయ పచ్చడిలోకి మరింత కారాన్ని చేర్చింది. మొగుడికి కారంతోటే గుణపాఠం నేర్పాలనుకుంది కాబోలు.

ఎల్లయ్య ఆ కారాన్ని మిరియాల్ని లెక్కచేయడు. అతని మనసు ఉల్లాసంగా ఉంది. వూహాలోకాల్లో తేలి పోతున్నాడు. రాజధానిలో ఎవరెవరిని కలవాలో లిస్టు వేసుకుంటున్నాడు.

* * *

హైదరాబాదులో బస్సు దిగగానే రిక్షా పట్టుకుని ఎమ్మెల్యే క్వార్టర్సు బయల్దేరాడు ఎల్లయ్య. క్వార్టర్సులో చూస్తే కటా, రెండా! అందులోనూ 'ఏ', క్వార్టర్లట 'బి' క్వార్టర్లట. ఎక్కడేమరున్నారో తెలియదు. రోజుల ఆఫీసులో వాకబు చేస్తే రమాకాంతరావులు ఇద్దరు ముగ్గురు ఉన్నట్లు తెలిసింది. స్వరాజ్య రమాకాంతరావని పూర్తి పేరు చెప్పినా, ఎవరూ గుర్తుపట్టే పరిస్థితుల్లో లేరు.



ఆంధ్రప్రభ అంటే పసిపిల్లలకూ ఇష్టం!

—ఫోటో: హరిప్రసాద్

ఎందుకంటే ప్రతి ఎమ్మెల్యే స్వరాజ్య సముద్ధరణకు నడుం కట్టినవాడే కాబట్టి, వారి పేర్లను మొదట డాక్టరు, కళాప్రపూర్ణ, పద్మశ్రీ లాంటి బిరుదుల్లా 'స్వరాజ్య' అనే ఒక బిరుదును తగిలించుకున్నారు. నియోజకవర్గం పేరూ, అతనితో పోటి చేసి వోడిపోయిన అభ్యర్థి పేరూ చెప్పిన తరవాత, ఓహో! ఆయనా! ఫలానా క్వార్టరులో ఉంటాడు చూడండని చెప్పారు. ఆ నంబరు పుచ్చుకుని కాస్సేపు అటూఇటూ తిరిగి ఎలాగో కనుక్కోగలిగాడు. డోర్‌కు తగిలించిన నేమ్ ప్లేట్ మీాద స్వరాజ్యరమాకాంతరావు ఎం.ఎల్.ఏ. 'అవసరాల దిబ్బ' నియోజకవర్గం అని వ్రాసి ఉంది.

ఎల్లయ్య సంతోషంతో వూపిరి పీల్చుకుని మెల్లగా తలుపు తట్టాడు. కొద్దిసేపటిసి, కార్వాన్ జీను పోసుకుని కదిలించ్చినట్లున్న ఒక వ్యక్తి వచ్చి, 'ఎవరు కావాలి?' అని అడిగాడు.

"ఎం.ఎల్.ఎ. స్వరాజ్య రమాకాంతరావుగారి ఇల్లిదేనాండీ?"

"యస్సెస్సా! ఇదే" అన్నాడా వ్యక్తి ఉస్సురస్సో అని పిట్టల్ని ఎగరగొడుతున్నట్లు.

"మరి ఎమ్మెల్యేగారున్నారాండీ ఇంట్లో?" ఎల్లయ్య ప్రశ్న.

కార్వాన్ వ్యక్తి కళ్ళింతలు చేస్తూ, వీడెవడో దేవమొహం వచ్చింకా గుర్తు పట్టడం లేదనుకుని, "నేనేనయ్యో! ఆ స్వరాజ్య రమాకాంతరావును" అన్నాడు.

ఈ అవతారాన్ని చూస్తే ఎమ్మెల్యేలా కనిపించడం లేదు. అయినా పోనీలే మనకెందుకా గొడవలనుకుని, "అయితే మీరు మా సమితి ప్రెసిడెంటుగారైన సాక్షాద్భగవాన్లుగారి బావమరుదులు గదండీ" అని అడిగాడు.

ఆ ఎమ్మెల్యే ఎల్లయ్యను ఇంట్లోకాహ్వానించి కూచోడానికి కుర్చీ చూపించి తానూ కూచున్నాక, "వ్వాట్! సాక్షాద్భగవాన్లుకి నేను బావమరిదినా

లో! నేనే వాడికి బా...వు కాను." అన్నాడెమ్మెల్యే.

"హ. హ. హ ఏహో తెలిక" ఎల్లయ్య పళ్ళు నమిలాడు.

ఎమ్మెల్యేకు నిరాశ కలిగింది కాబోలు, "అలా నైతే చెప్పుకోవాలయ్యా! ఈ తెలుసుకునే లాగాయి లేనే మనదేశం రోజు రోజుకు ముందుకు పోతాల్సి ది కాస్తా వెనక్కుపోతోంది ఉపన్యాస ధోరణిలో అనేసి, "మా భగవాన్లు బాగున్నాడా?" అడిగాడు.

'అవును. బాగానే ఉన్నాడండీ. ఉత్తరం కూడా రాశాడండీ మీరా కిమ్మని." ఎల్లయ్య జేబులోంచి ఉత్తరం తీసిచ్చాడు.

స్వరాజ్య లో రాకాంతరా నా ఉత్తరా న్నందుకుంటూ 'పంపించేసిన తెలుగా?' అన్నాడు.

'అవును.'

"పేరకయ్యా. ఎమ్మెల్యేలు పాపం వాడి ఉన్నట్లో పేరు నిలకన్నాని చేయించాలా? నువ్వు నా లోపల్కిం ఖా?"

"అవేమీ అక్కర్లేదండీ".

"మరేం కావాలో చెప్పు?" నిరాశ చెప్పాడు ఎమ్మెల్యే.

"మాకు మినిస్టరు అనవ్వాలనుకునారు తెలు సండీ?"

"ఏం? ఎందుకు తెలియదు. బాగా తెలుసు. అయన మా మేనత్త కొడుకుకూడాను."

ఎల్లయ్య కాస్త నసుగుతూ, "ఆ మినిస్టరుగారికి నా గురించి ఒక ఉత్తరం ముక్క రాసి పెట్టండి సార్" అని అడిగాడు.

"ఉత్తరం, దక్షిణాం అంటూ ఆ దిక్కూ ల్లెందు కయ్యా తలుచుకుంటావ్? పర్సనల్‌గా వచ్చి నీ పని చేయిస్తా న్నే" అభయ మిచ్చాడు యెమ్మెల్యే.

పొగడ్డాని కిదే అదనుకుని, "పొద్దుట్నువాన్లుగా తన్నటున్న మీరు వ్యవహారిడం లేని వారుగా, వేడివేడి అన్నం మీద వెన్న ముద్ద లాటి హృదయంతో వలిపిస్తున్నారు నా కంటికి. నా కోసం మీరంత దూరం రావడం ఎందుకు లెండి సార్. లెటర్ రాసి పెట్టండి చాలు." అన్నాడు ఎల్లయ్య.

"వెంట వచ్చి పని చేయిస్తానంటే ఒప్పుకోని వాడిని నా హాల్ ఎమ్మెల్యే సర్వీసులో నిన్నొకన్ని చూశాను. అలాగే రాసిస్తాను. ఏం రాయమంటావ్ చెప్పు?" అని లెటర్ పాడ్ మీద ఎల్లయ్య చెప్పిందంతా రాసేసి, నవరినా నిరాశ పడకూడదని ట్రిం గు డోసులో రికమెండ్ చేశాడు.

*  *  *

అది గౌరవనీయులైన మంత్రిగారి అధికార నివాస గృహం. గేటు ముందు సాయుధుడైన రక్షక భటుడు పోత పోసిన కాంస్య విగ్రహంలా విగ్రహంతో నిలుచున్నాడు. లోపల అటునుండి ఇటు ఇటునుండి అటు గాంధీ టోపీలు తిరుగాడు తున్నాయి. పరి మళ్ళలో కొంగలా.

ఎల్లయ్య రిక్షా దిగి నేరుగా రక్షక భటుడి దగ్గరకు వెళ్ళి, 'అయ్యగారున్నారా?" అని అడిగాడు.

'అందర్ పూచో" భటుడి ముక్తసరి జవాబు.

"వీడి కడుపు మండ ఉన్నది తెలిదు నీకి తెలి యదా?" అని గొణుక్కుని లోనికి వెళ్ళాడు.

అక్కడ చాలరు ఏమిటేనా చర్చించుకుంటున్నారు. ఎవరూ ఎల్లయ్య రాకను గుర్తించ లేదు. గమనించినా పట్టించుకో లేదు. ఎవరికి వారే యమునాతీరేలా ఉన్నారు. ఒకతను వనాంతం బీడీ కాలుస్తూ, తనలో తాను ఆలోచించుకుంటూ ఒంటిగా కూచున్నాడు.


3 సంవత్సరాలు గ్యారంటీ గల మెరి సూపర్ స్పెషల్ బంగారు కవరింగ్ నవలము 15 సంవత్సరాల పరిశోధన ఫలితంగా – భారత దేశంలో ప్రప్రథమంగా తయారు చేస్తూ, దేశమంతటా విరివిగా వి. పి. పి. ద్వారా పంపే సంస్థ. ఉచితంగా కేటలాగ్ పొంది అన్ని వివరాలు చూడగలరు. అందులోని సంఖ్యలు సూచిస్తూ, ఉత్తరం రాస్తే, వి. పి. పి. ద్వారా వస్తువులు పంపబడతాయి. (వి. పి. పి. ఛార్జీలు అదనం)



TRADE MARK (346088) ESTD: 1963

MERI GOLD COVERING WORKS

14, RANGANATHAN STREET, T. NAGAR, POST BOX No. 1405, MADRAS-600 017.

అతను ప్యూనై వుంటాడని పసి గట్టాడు ఎల్లయ్య. ఎందుకంటే అతను ముతక ఖాదీ షర్టు వేసుకుని మోకాళ్ళ దగ్గర ఉబ్బుగా వున్న పైజామాను వేసుకున్నాడు. ఎంత నామోషీ లేదనుకున్నా సిగరెట్టు కాలుస్తాడు కాని బీడీ కాల్చడం తాను మానేడు. కాబట్టి, అతనే ప్యూను అని నిర్ధారించుకుని దగ్గరకు వెళ్ళి 'అయ్యగారున్నారా?' అని ప్రశ్నించాడు.

ఆవలించుకుంటూ తేరుకున్న ఆ ప్యూను, "ఆ. ఆ. ఉండారు" అన్నాడు జవాబుగా.

"మంత్రిగార్ని ఎప్పుడు కలవడానికి వీలు పడుతుందంటావ్?"

ఇప్పుడిప్పుడే సాంబర్ (ఛాంబర్) లోంచి తానా గది కెళ్ళిండ్రు. "ప్యాగార్నడగుండి" అంటూ మంత్రిగారి పి. ఏ. గదిని చూపించాడు ప్యూన్.

మంత్రిగారి పి. ఏ. చుట్టూతా జనం కూచుని ఉన్నారు. వారేదో అడగడం, ఆయన ఏదో జవాబు చెప్పడం, రాసుకోవడం చేస్తున్నాడు.

ఎల్లయ్య పి. ఏ. దగ్గరకు వెళ్ళి 'నమస్కారమండీ' అన్నాడు. అతను తలెత్తి చూడకుండానే రాసుకుంటూ 'నమస్కారం చెప్పండి' అన్నాడు. ఏం సంగతో చెప్పమన్నట్టు.

"నన్ను ఎల్లయ్యంటారండీ".

పి. ఏ. తల ఎత్తి, "నువ్వెల్లయ్య వయితే నన్నేం చేయమంటావ్" అన్న విధంగా చూశాడు.

"ఎం. ఎల్. ఏ., స్వరాజ్య రమాకాంతరావుగారు మంత్రిగారిని కలుసుకోమని పంపించారండీ."

"ఏ విషయంలో?"

"అయ్యా. నా స్వవిషయం."

"చెప్పకూడనిదా." పి. ఏ. అనుమానం.

"అలాని కాదు కాని మంత్రిగారితో ప్రత్యక్షంగా మాట్లాడాలని" సందేహ నివృత్తి చేశాడు ఎల్లయ్య.

"అయితే ఒక చీటీ మీద మీ పేరు రాసివ్వండి."

ఎల్లయ్య రాసిచ్చాడు. పి. ఏ. ఆ చీటీని తీసుకెళ్ళి లోపల మంత్రిగారి టేబిల్ మీద ఉంచి వచ్చి, 'ఇప్పుడే లోని కెళ్ళారు. తాగానే కలుద్దురు గాని' అని చెప్పాడు.

'సరేనండి' అని అక్కడే ఒక కుర్చీలో కూచున్నాడు.

పది నిముషాలు గడిచాక మంత్రిగారి రూములోంచి ప్యూను దూసుకొచ్చి "ప్యాగారా! అయ్యగారు పిలుస్తుండారండీ!" అన్నాడు.

"ప్య యేమిటోయ్. నీ పిండాకూడు. పి. ఏ. అని సరిగా అనలేవా?" తన డిజిగ్నేషన్ను అవకతవకలుగా చేస్తున్నందుకు ప్యూను మీద మండిపడ్డాడు పి. ఏ.

'మీ లాగ చదువుకో లేదు కదండీ. ఏం జేసేది యూనా జోద్దిమరి.' ప్యూను తనను తాను సమర్థించుకున్నాడు.

'ఏడవలేక పోయావ్' అని విసుక్కుంటూ 'సర్లె వస్తున్నా పద' అని చెప్పి, మంత్రిగారి రూమ్‌లోకి వెళ్ళిపోయాడు పి. ఏ.

పది నిమిషాలు గడిచాక పి. ఏ. ఇవతలకు వచ్చి ఎల్లయ్య కేసి చూస్తూ, "వెళ్ళండి ఇదే సమయం. ఆలస్యమయితే మంత్రిగారికి విజిటర్ల ప్రాబ్లం ఎక్కువై పోతుంది" అని పురమాయించాడు.

ఎల్లయ్య లేచి మంత్రిగారి గదిలో కెళ్ళాడు. ఏర్ కండిషన్డ్ చేసినందువల్ల గదిలో చాలా చల్లగా ఉంది. నేల మీద రంగు రంగుల తివాసీలు పరిచి ఉన్నాయి. మధ్యన రివాల్వింగ్ చేర్, దాని కెదురుగా పెద్ద టేబులూ ఉన్నాయి. చేర్లో ఒక దీర్ఘ కాయం కూచుని ఉంది. ఎదారిలో జెముడు మొక్కల్లా అక్కడక్కడా ఉన్న కొన్ని వెంట్రుకలు మాత్రం అతని బట్ట తలకు అలంకార ప్రాయంగా ఉన్నాయి. ఆ కారు నలుపు ముఖంలో ఏ భావాలున్నాయో గుర్తించడం చాలా కష్టమే. అతనే అమాత్యవర్యులు. ఆపద్బాంధవులు.

ఎల్లయ్య వంగి వంగి దండాలు పెట్టాడు. దండాలను స్వీకరించా మన్నట్టు తలను పైకి కింద కాడిస్తూ, 'ఎల్లయ్య అంటే?' అన్నా డనుమానంగా మంత్రి.

"నేనేనండీ ఆ ఎల్లయ్యను. ఎమ్మెల్యే స్వరాజ్య రమాకాంతరావుగారు పంపించారు."

"అలాగా." తలూపాడు మంత్రి.

'ఆయ. ఇదుగోనండి ఉత్తరంకూడా రాశారు మీ కిమ్మని.' జేబులోంచి ఉత్తరం తీసి అందించాడు ఎల్లయ్య మంత్రిగారికి.

ఎల్లయ్యను కూచోమని సైగ జేసి, చదవడంలో నిమగ్నమై పోయాడు. మంత్రిగారేం కొంటారో కాదంటారో కూడదంటారో అన్న మీమాంస క్రైం పిక్చర్‌లో సస్పెన్సులా చంపుతోంది ఎల్లయ్యను.

ఉత్తరాన్ని మడుస్తూ, "హా హా హా . ఇంత చిన్న విషయానికి ఉత్తరం ముక్క పట్టుకుని అంత దూరం నుండి ఎందుకు రావడం? ఫోను చేయలేక పోయాడా రమాకాంతం?" అన్నాడు మంత్రి.

"ఇక్కడికి వారే స్వయంగా వస్తా నన్నారు. నేనే వద్దన్నాను. ఫోను చేస్తే మరి నాకు మీ దర్శన భాగ్యం కలిగేది కాదు. మిమ్మల్ని కలుద్దామనే అభిలాషతోనే ఆయన వద్దని ఇలా వచ్చానండి." చేతులు నలుపుకుంటూ అతి వినయం ప్రదర్శించాడు ఎల్లయ్య.

'అలాగా. సర్లే' చూద్దాం మంత్రిగారి ఉవాచ.

"చూద్దామనకండి మహా ప్రభో! చేద్దామనండి. ఆపద్బాంధవులు మీరు" ఎల్లయ్య ప్రాధేయ పడ్డాడు.

"ఆపద్బాంధవులు నా పేరనయ్యా" అన్నాడు మంత్రి.

"అనాథ రక్షకులు."

"అది నా తీరు."

"ఈ విశాల భారతంలో'. . . అవతలేమనాలో ఎల్లయ్యకు తోచలేదు. తికమక పడ్డాడు.

"నా లోక పూరు". వాక్యాన్ని పూరించాడు ఆపద్బాంధవుడు.

"మీతో నే నేం చెప్పలేక పోతున్నానండి". నిరాశ పడ్డాడు ఎల్లయ్య.

"అందుకే ఇంకేం పొగడ నవసరం లేదంటున్నా". వాటిని వినివిని మొహం మొత్తినట్టు కనిపించాడు మంత్రి.

ఎల్లయ్యలో అనుమానం ఇంకా పీడిస్తూనే ఉంది. అందుకే 'అయ్యా నా విషయం' అంటూ



ప్రోగ్రెస్ ®
బర్నర్
అంటే నాణ్యత
అన్నమాట అంటే
చిరకాలపు మన్నిక
ఇబ్బంది పెట్టకుండా
సేవ.
ప్రోగ్రెస్
భారతదేశంయొక్క మొట్టమొదటి
బర్నర్ - ఏ కిరసిన్ తో చూసినా
విలువలో నాయకత్వం వహిస్తున్నది.
ఇంటర్నేషనల్ బర్నర్
మేన్యుఫేక్చరింగ్ కం.
పోస్ట్ బ్యాగ్ నం 17610 బొంబాయి 400 054
3 BROTHERS/TL

ఉచితం! ఉచితం !!

తెల్ల మచ్చలు

మా చికిత్స ప్రారంభించగానే మచ్చల రంగులో మార్పు వస్తుంది. పరీక్షించి మా మందు ఎంత పని చేస్తుందో చూడండి. రోగ వివరాలు వ్రాసి ఉచితంగా ఒక ప్యాకెట్ మందు పొందండి.

LALIT AYURVEDIC
PHARMACY (AW)
P.O. Katri Sarai (GAYA)

దీర్ఘ వ్యాధులకు ఉత్తమసిద్ధవైద్యం!

నరముల బలహీనత
ధాతుపుష్టి యవ్వనశక్తి
హెర్నియా చర్మవ్యాధులకు
పోస్టు ద్వారా కూడా కలదు
వరిబీజం (బుడ్డ)
మూత్రవ్యాధులకు
ఆపరేషన్ లేకుండా-రండి
డా॥ దేవర, ఫోన్: 551, మార్కెట్ సెంటర్, తెనాలి.
బ్రాంచి: 26, నార్త్ బోగ్ రోడ్, మద్రాసు—17

దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు—17.

వ్రరో మారు జ్ఞాపకం చేశాడు.

'ఇక్కడ దిద్దుతా; నేనూ చెబుతున్నా' అని పోవిూ ఇచ్చి ఫ్యాన్‌తో పి. ఏ. కోసం కబురంపాడు.

"పి. ఏ."

"యస్. సర్."

"ప్లీజ్ ఇన్‌క్లూడ్ హిజ్ నేమ్ ఇన్ దట్ లిస్ట్" అని ఆర్డరు వేశారు ఆపద్బాంధవుడుగారు.

ఎల్లయ్య మంత్రిగారికి నమస్కార బాణాలు వేసి గదిలోంచి బయటకు వచ్చాడు. పి. ఏ. కూడా అతా వెంబడే వస్తూ, "ఏ ఎల్లయ్య వి వ్రాయ మన్నారండీ" అని అడిగాడే.

"బాబ్బాబూ! ఏ. ఎల్లయ్యని రాసుకున్నారంటే ఎవరా ఎల్లయ్యని తికమక పడిపోతారు. ఈ దేశంలో ఎంతమంది ఎల్లయ్యలో మరి. ముచ్చటగా ఏ మెరుగని ఎల్లయ్య అని రాసుకోండి."

"దేశంలో ఏమెరుగని ఎల్లయ్యలు కూడా బోల్డు మంది ఉన్నారుగా! పూర్తి పేరుగూడా చెప్పండి."

"పూర్తి పేరండీ! తెలివితక్కువపాలెం"

"ఇంక పూర్తి వివరాలు చాలులెండి. ఇక మీరు వెళ్ళొచ్చు" అన్నాడు ఎల్లయ్యతో పి.ఏ.

ఎల్లయ్య హృదయం ఢిల్లీ పచ్చిట్లయ్యింది. ఆ కష్టం వృధా కానందుకు చాలా సంతోషపడ్డాడు.

దీనజనహిత మహా సభలారంభమై అవ్వాలిటికి మూడు రోజులు. ఈ సభలకు రాష్ట్రం నలుమూలల నుండి వచ్చినవారున్నారు. ఆ రోజుతో మహాసభలు ముగుస్తాయి. ముగింపు సమావేశంలో దీనజనహిత కార్యాలగు గురించి మదింపు వేస్తారట. కొందరు దీనబంధువులకు సన్మానం గావిస్తారట.

ఆహూతులందరూ షామియానాల కిందకు చేరుకున్నారు. శాసనసభ్యులు, అమాత్యవర్యు లొక్కొక్కరే వచ్చి సభామంటపంలో సభాసీనులయ్యారు.

ఆహ్వాన సంఘం కార్యదర్శి వేదిక పైకి వచ్చి, సభనంతా ఒకసారు కలయజూసి, ఒక పొడి దగ్గు దగ్గి, చిటిక వేసి మైకుల్ని టెస్టు చేసుకుని, "ఓ మహాజనులారా! ఈ మహాసభల్ని నిర్విఘ్నంగా కొనసాగించడంలో మీరెల్లరు అమితోత్సాహంతో పాలు పంచుకున్నందుకు మిమ్మల్నందరినీ అభినందిస్తున్నాము. ఎందరో మహానుభావులున్నారు గదా! మరి ఒక్కొక్కరికి వరుసగా వందనాలు చెప్పుకుపోతే కొన్ని రోజులు పడతాయి. కాబట్టి టూకీగా, టోకుగా అందరికీ వందనాలః అర్పించుకుంటున్నాము. ఇకపోతే ఇప్పుడు కొందరు ప్రముఖ వ్యక్తుల్ని సన్మానించాల్సిన బాధ్యత ఈ సభవారి ముందు ఉంది. కాబట్టి ఆ వ్యవహారాన్ని సన్మాన సంఘాధ్యక్షులునూ, అమాత్యవర్యులునూ ఐన ఆపద్బాంధవుడుగారు నిర్వహిస్తారని మీకు సవినయముగా మనవి చేస్తూ అధ్యక్షులవార్ని వేదిక నలంకరించవలసిందిగా ఆహ్వానిస్తున్నాను" అని కార్యదర్శి ఆపద్బాంధవుడుగారు కూచున్నవైపుకు చూడసాగారు.

ఆపద్బాంధవుడు తన దీర్ఘకాయాన్ని మోసుకుంటూ, సభలోని వారిని రాసుకుంటూ, బుర్రను తడుముకుంటూ వచ్చి వేదిక మీద ఉచితాసనంలో ఉచితంగా కూచోబోయాడు. కాని, అక్కడే ఒక ఫోటోగ్రాఫరు కెమెరాను సిద్ధం చేసి క్లిక్ చేయ మన్నాడని తెలిసి, కూచోడం మానుకుని, ఒక చిరునవ్వు నవ్వి సభికులకు నమస్కారం చేశాడు. ఆ నమస్కారముద్రనే మాత్రం చెరిగి పోనివ్వకుండా ఛాయాచిత్రకారు డాయన చిత్రాన్ని కెమేరాలో బంధించి వేశాక వెళ్ళి కుర్చీలో కూచున్నాడు.

ఇంతలో అంతటి బావగారు మంత్రిగారి హోదాలో వెలుగుతున్నవాను, అధ్యక్షపీఠాన్నలంకరించినప్పుడు సత్కరించకపోవడం బాగోదని స్వరాజ్యరమాకాంతరావు ఎమ్మెల్యే ది గ్రేట్ ఒక పూలమాలను తెచ్చి ఆపద్బాంధవుడి మెడలో వేశాడు. సభ యావత్తూ కరతాళధ్వనులతో ప్రతిధ్వనించింది.

ఇద్దరు ముగ్గురు వక్తలు ముక్తసరిగా మాట్లాడి విడిన, అధ్యక్షులవారు ఆసనంలోంచి లేచి, "సభికులకు నమస్కారం! ఈ మహాసభల్ని జరుపుకోనడం, మనజాతి చరిత్రలో సువర్ణాధ్యాయానికి శ్రీకారం చుట్టడం, ఒకేసారి జరిగాయని చెప్పుకోవచ్చు. ఏ ఉద్యమ విజయానికైనా కార్యకర్తల నిరంతర కృషి అత్యవసరం. వారిలో దీక్ష, దక్షత, చాతుర్యంలాంటి కొన్ని సుగుణాలుండి తీరాలి. ఇక దీనజనసముద్ధరణ మహోద్యమంలో సర్వస్వాన్ని త్యాగం చేసి సంఘక్షేమానికై పాటుపడిన, ఘనులైన నిస్వార్థ సేవకులు కొందరికి సన్మానం చేయవలసిన బాధ్యతలను నాపై ఉంచారు. దయచేసి ఆ పెద్దలు తమ పేరు చదవగానే ఈ వేదిక మీదకు విచ్చేస్తారని ఆశిస్తున్నాను.

ముందుగా చతురవచోనిధులు, కార్యశూరులునూ, దీక్షాదక్షులునూ దీనబంధువులునూ అయిన తెలివితక్కువపాలెం కాపురస్తులగు ఏమెరుగని ఎల్లయ్యగారిని వేదిక మీదకు దయచేయుమని మనవి చేస్తున్నాను."

జనాల్లో కలకలం బయలు దేరింది. ఎవరీ ఏమెరుగని ఎల్లయ్య? ఎక్కడా పేరు వినలేదే ఏ పేపర్లోనూ చదవలేదే అంటూ గుసగుసలాడుకుంటున్నారు.

సభా కార్యదర్శి మైకు ముందుకు వచ్చి, 'పెద్దలారా! మీరు కాస్సేపు ఓపిక పట్టండి. ఏమెరుగని ఎల్లయ్యగారు ఆరుగో వచ్చేస్తున్నారు. మీరు నిశ్శబ్దంగా ఉండాలి." అన్నాడు ఎల్లయ్యను అత్యంత ప్రాముఖ్యంగల వ్యక్తిగా పరిగణిస్తూ.

జనాన్ని అటూ ఇటూ తోసుకుంటూ వెళ్ళి, ఏమెరుగని ఎల్లయ్యగారు వేదిక నెక్కగానే, మంత్రియునూ అధ్యక్షుడునూ అయిన ఆపద్బాంధవుడుగారు ముసిముసి నవ్వులు నవ్వుతూ, నుదుట తిలకం దిద్ది, పుష్పమాలంకృతుల్ని గావించి, కార్యదర్శి అందించిన కాశ్మీరు శాలువాను కప్పారు.

ఎవరూ చప్పట్లు చరవకపోవడం గమనించి కార్యదర్శి సభలోనివారి మర్యాదను మరిచిపోయారేమోనని తనే చరిచి జ్ఞాపకం చేశారుగూడా. అయినా రెస్పాన్సు లేదు. ఎక్కడో చివరగా ఉన్న జనంలోంచి పదిమంది మాత్రం చప్పుడయ్యి అవనట్లు కరతాళధ్వనులు చేశారు. ఆ పదిమందీ తెలివితక్కువపాలెం వారేనని, ఏమెరుగని ఎల్లయ్య తాలూకు మనుషులేనని, అతను ఇప్పుడు కప్పుకుంటున్న శాలువా రెకమండేషను బాపతుదేనని ఆ సభికులకేం తెలుసు?

★

